## ప్రశ్న:

## “క్రొత్త నిబంధన సంఘాన్ని మనం ఎలా గుర్తించగలం?”

## జవాబు:

రక్షణ అనేది కేవలం మంచి, నీతి క్రియల మీదనే ఆధారపడియున్నట్లయితే, క్రొత్త నిబంధన సంఘాన్ని గుర్తించడానికి ప్రయత్నించడం వ్యర్థం. సంఘారంభమునకు ముందుగానే, కొందరు బహు శ్రేష్ఠమైన నీతి క్రియలు గలవారున్నారు, మరియు యిప్పుడు కూడా, ప్రభువు యొక్క సంఘంలోనేమి, వెలుపల కూడా గొప్ప సూత్రాల ప్రకారం జీవించే వారున్నారు. నీతి క్రియలు పాపిని పరలోకానికి కొనిపోగలిగినట్లయితే, క్రీస్తు యొక్క క్రూరమైన మరణము అవసరము లేనిదియు, అర్థరహితమైనదియునై యుంటుంది. అయితే, ఆయన రక్తము రక్షణకు అవసరమైనట్లయితే, అలాగే ఆయన సంఘము కూడా అవసరమై యుంటుంది, ఎందుకంటే, ఆయన రక్తం సంపాదించింది ఆయన సంఘాన్నే (అపొ. 20:28). సువార్తకు విధేయుడయ్యే ప్రతి పాపి యొక్క విమోచనా క్రయ ధనాన్ని ఆయన రక్తం చెల్లించింది – తన దోషంనుండి శుద్ధీకరించబడిన ఆ పాపి రక్షింపబడిన ప్రజల సమూహంలో సభ్యుడైయుంటాడు. ఆ సమూహమే క్రొత్త నిబంధన సంఘము. గనుక ఆ సమూహంలో సభ్యుడు కావాలంటే, గత పాపములనుండి రక్షింపబడినవాడై యుండాలని దాని అర్థం. ఆ సమూహంలో నమ్మకత్వం కలిగి యుండడమంటే, పరలోకమును గూర్చిన నిరీక్షణ కలిగియుంటాడని అర్థం. ఆ సమూహానికి వెలుపల ఉంటే రక్షణ లేనివాడుగా, పరలోకమును గూర్చిన వాగ్దానం లేనివాడుగా ఉంటాడని అర్థం. ఈ వ్యత్యాసమే సంఘాన్ని గుర్తించి, అందులో భాగమైయుండడం అవసరమని నిర్ధారిస్తుంది.

కొరింథులో, ప్రభువైన యేసు యొక్క సమాచారాన్ని విని, ముంచడం పొందారు (అపొ. 18:8; రోమా 6:3–5 చూడు). ఆ పాపులు, గత పాపములనుండి పవిత్రపరచబడిన తరువాత, “కొరింథులో ఉన్న దేవుని సంఘము” అని పిలువబడ్డారు (1 కొరింథీ. 1:2). అందునుబట్టి, పాపులు ఏ స్థలంలో ఉన్నా, ప్రభువైన యేసును గూర్చిన సమాచారము విని, విశ్వాసంతో కూడిన విధేయతను కనుపరచినట్లయితే (అపొ. 16:31; రోమా 1:5), క్రొత్త నిబంధన సంఘమైయున్న – రక్తంతో కొనబడిన జనములో వారు సభ్యులైయుంటారు.

ఏమి ఎరుగని పిల్లలకు తల్లిదండ్రులు బాప్తిస్మమిచ్చినప్పుడు, కనీసం విశ్వాసులు కూడా కాని ఆ బిడ్డలు లేఖనానుసారంగా క్రొత్త నిబంధన సభ్యులైనట్లు – వారి విషయమై

చెప్పబడదు. పైపెచ్చు, ఆ బిడ్డలుగాని, తల్లిదండ్రులుగాని చిలకరింపబడినవారైతే, బాప్తిస్మమందు వారాయనతో కూడా పాతిపెట్టబడలేదు గనుక (రోమా 6:4), వారు క్రొత్త నిబంధన సంఘంలో సభ్యులైయున్నారని ఖండితంగా చెప్ప వీలుపడదు.

ఒక సంఘం తన మూలాన్ని క్రొత్త నిబంధనలో కనుగొనలేక పోయినట్లయితే, ఏదో ఎన్‌సైక్లోపీడియాలోనో, లేక సంఘ చరిత్రలోనో కనుగొనవలసి వస్తే, ఆ సంఘము క్రొత్త నిబంధన సంఘమని చెప్పుకొనడానికి వీలుకాదు. క్రీస్తు[1] యొక్క మరణము, సమాధి, పునరుత్థానాల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినమున యెరూషలేములో ఆ సంఘము ఆరంభింపబడక పోయినట్లయితే (లూకా 24:46, 47; అపొ. 2:41–47; 11:15), క్రొత్త నిబంధన సంఘమని అది చెప్పుకోలేదు.

ఒక సంఘము ఏ పురుషుడునో లేక స్త్రీనో తన స్థాపకుడుగా లేక స్థాపకురాలుగా చూచినట్లయితే, అది ప్రభువైన యేసు కట్టిన సంఘమని చెప్పనొల్లపడదు (మత్తయి 16:18). క్రొత్త నిబంధనలోని రచనలనుగాక, ఏ సంఘమైనా, వాటితోపాటు ఏ మత విశ్వాసము లేక మత సిద్ధాంతమునకైనా కట్టుబడియున్నట్లయితే, అది క్రొత్త నిబంధన సంఘముగా చెప్పుకొన వీలుపడదు (యోహాను 14:26; 16:13; 1 యోహాను 4:6; 2 యోహాను 7–9 చదువు).

మరోవైపు, వారంలో మొదటి దినాన ఒక సంఘం రొట్టె విరుచుటకు కూడి వస్తున్నట్లయితే (అపొ. 20:7), అది క్రొత్త నిబంధన సంఘమనే ఒక గుర్తింపదగిన చిహ్నమైయుంటుంది. తమ రాబడిలోని భాగాన్ని ప్రభువు పనికొరకు వారంలో మొదటి దినాన యిచ్చే సభ్యులుగలదైయుంటే (1 కొరింథీ. 16:1, 2), అది క్రొత్త నిబంధన సంఘముగా గుర్తింపదగిన ఒక చిహ్నమైయుంటుంది. ఒక సంఘము – కీర్తనలు, సంగీతములు, ఆత్మసంబంధమైన పాటలు పాడడానికి కూడివచ్చేదైయుంటే (ఎఫెసీ. 5:19), అది క్రొత్త నిబంధన సంఘంగా గుర్తించడానికి ఒక చిహ్నమైయుంటుంది. ఈ ఆరాధనా కార్యక్రమాలతో పాటు, వాయిద్యాలు వాయించినా, ధూపం వేసినా, విగ్రహాలకు మ్రొక్కినా, ప్రార్థనలో కొవ్వొత్తులు వెలిగింప వచ్చినా, క్రొత్త నిబంధన సంఘములో లేని గుర్తింపు కొరకైన చిహ్నాలు అందులో ఉన్నాయి (గనుక అది క్రొత్త నిబంధన సంఘం కాదు).

ఒక సంఘము భక్తిగల యథార్థవంతులతో కూర్చబడినదైయుంటే, క్రొత్త నిబంధన సంఘానికి ఉండే ఒక గుణ లక్షణం దానికి ఉంది. ఒక వేళ దాని సభ్యులు లోకసంబంధులై శరీర ఆశలకు, వాంఛలకు లోనైనవారైయుంటే (గలతీ. 5:24, 25; 1 యోహాను 2:15). నమ్మకమైన క్రొత్త నిబంధన సంఘానికి అది కేవలం వ్యతిరేకమయ్యిందే.

ప్రభువు పని విషయంలో ఒక స్థానిక సంఘం యితర స్థానిక సంఘాలతో సహ కరించునదైయుంటే, అంటే, సువార్త వ్యాపకంలోను, క్షేమాభివృద్ధి కార్యక్రమంలోను, ధర్మ కార్యాలు జరిగించడంలోను సహకరించునదైయుంటే (అపొ. 11:22–24, 29, 30), క్రొత్త నిబంధన సంఘంగా గుర్తింపదగిన యొక చిహ్నం దానికుంది. తక్కిన స్థానిక సంఘాలతో అది సహకరించ నిరాకరించినట్లయితే, ఆ విషయంలో క్రొత్త నిబంధన సంఘంగా ఉండే అవకాశం లేదు. ఒక సంఘం సువార్తను ప్రకటించడంలో (ఫిలిప్పీ. 4:15–17), దేవుని ప్రజలకు క్షేమాభివృద్ధి కలిగించుటలో (అపొ. 15:3), ధర్మ

కార్యక్రమంలో (అపో. 6:1–6), వ్యక్తులతో సహకరించుతున్నట్టయితే, క్రొత్త నిబంధన సంఘంగా గుర్తింపదగిన ఒక చిహ్నం దానికుంది. అది అలాటి సహకారాన్ని యివ్వ నిరాకరించినట్లయితే, ఆ విషయంలో అది క్రొత్త నిబంధన బోధను అనుసరించని సంఘంగా ఉంటుంది.

సంఘానికి ఏదేని ఒక నామకరణం ఉంటే, ఆ విషయంలో అది క్రొత్త నిబంధన సంఘంగా లేదు. పైగా, అది తన్ను తాను ఒక మత శాఖగా చేసికొంది, ఎందుకంటే, మత శాఖ పనే "అలా పేరు పెట్టుకొనడం." అలాయని పేరు పెట్టుకొనడమే మత శాఖ చేయడం. క్రొత్త నిబంధన సంఘం యొక్క పేరును వెదకడం వ్యర్థం. ఎందుకంటే, అది పేరు పెట్టబడనిది, అది మత శాఖలో (డినామినేషన్‌లో) చేరనిది.[2]

---

సూచనలు

[1]ప్రభువైన యేసుయొక్క జన్మ సమయాన్ని గూర్చి చెప్పదగినంత భ్రమ ఉంది. క్రీ.శ 1లో డిశంబరు 25న ఆయన జన్మించ లేదు. ఈ సంఘటన జరిగిన తరువాత దాదాపు ఆరు శతాబ్దాల తరువాతనే చరిత్ర లెక్కింపబడడానికి ఏ ప్రయత్నమైనా ఆరంభమయ్యింది (అంటే అంతకు ముందు అలాటి ప్రయత్నాలు ఏవీ జరుగలేదన్న మాట). తనకు లభ్యమైన (data డేటా) సాధనాలతో వెనుకకు పని చేసికొంటూ వెళ్లి (కరక్టని) సరియని తనకు తోచిన ఒక దినాన్ని Dionysius Exiguus నిర్ణయించాడు. అతని లెక్కలమీద ఆధారపడి, నేడు వాడుకలోనున్న క్రైస్తవ calendar స్థాపించబడింది. ఇందులో ఉండే యిబ్బంది ఏమంటే, తరువాత కాలంలో అతని డేట్ తప్పుగా రుజువు చేయబడింది. అతడు యింకా నాలుగైదు సంవత్సరాలు వెనుకకు వెళ్లవలసియుంది. ప్రభువైన యేసు జన్మించిన సంవత్సరం క్రీ.పూ. 5 గాని, 4 గాని అయ్యుంటుంది. ఈ సంవత్సరాలను పండితులు పలు మార్గాలగుండా వచ్చిన ఆధారాలను బట్టి నమ్ముతున్నారు: హేరోదు మృతి పొందిన సమయము, బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్య ఆరంభము, దేవాలయం కట్టబడడం, వగైరాలు ఆలోచనలోనికి తీసికోబడ్డాయి. వారి వాదాలు చెర్చించే ప్రయత్నం చేయకుండ, పండితులు ఈ తీర్మానంతో ప్రాక్టికల్‌గా తమ ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చారని మనం చెప్పవచ్చు (H.I. Hester, *The Heart of the New Testament* [Liberty, Mo.: Quality Press, 1963], 99); హేరోదు చనిపోయిన తోడనే చంద్ర గ్రహణం వచ్చినట్టు జోసీఫస్ ప్రస్తావించాడు (*Antiquities* XVII, vi. 4 [167]). ఈ గ్రహణం క్రీ.పూ. 4, మార్చి 12/13 తేదీగా గుర్తింపబడింది. గతంలో ఉపయోగించిన (Diocletian era) డయోక్లేషియన్ యుగాన్ని (ca. A.D. 500-550) Dionysius Exiguus రద్దుచేసి, ఆరవ శతాబ్దంలో కాల నిర్ణయ పట్టీని రూపొందించాడు; అతని సిస్టమ్ క్రింద మనముంటున్నాం. రోము స్థాపింపబడింది 754వ సంవత్సరము క్రీ.శ. 1 అయున్నట్టు Dionysius గుర్తించాడు; అయితే దోషం అతని లెక్కలు కట్టడంలో ఉంది. దీనికి తోడు, జోసీఫస్ యిచ్చిన ముందటి సమాచారం, – యేసు జన్మ క్రీ.శ. 4కు ముందై యుండదని పండితులు నమ్ముతున్నారు (Jack P. Lewis, *The Gospel According to Matthew*, Part 1, The Living Word Commentary [Austin, Tex.: Sweet Publishing Co., 1976], 50-51). [2]NASB ప్రకారం, ప్రభువు సంఘానికి ఈ క్రింది బిరుదులు యివ్వబడ్డాయి: 1) "నా సంఘము" (మత్తయి 16:18), ఒకసారి. 2) "సంఘము" (మత్తయి 18:17), 63 సార్లు; "సంఘములు," 29 సార్లు. 3) "దేవుని సంఘము" (1 కొరింథీ. 1:2), దాదాపు 9 సార్లు; "దేవుని సంఘములు," 3 సార్లు. 4) "అన్యజనులలోని సంఘములు" (రోమా 16:4), 1 సారి. 5) "క్రీస్తు సంఘములు" (రోమా16:16), 1 సారి. 6) "పరిశుద్ధుల సంఘములు" (1 కొరింథీ. 14:33), 1 సారి. 7) "జ్యేష్ఠుల సంఘము" (హెబ్రీ.12:23), 1 సారి. ఈ విధంగా, వారి పిలుపును సూచించుతూ, దానిలో ఉండే జనులెవరో సూచించుతూ, వారు ఎవరికి సొంతమో దాన్ని సూచిస్తూ, సంఘము ఏడు విధాలుగా వర్ణించబడింది – అయితే ఏ పేరూ దానికి సప్లై చేయబడలేదు. క్రొత్త నిబంధన సంఘానికి ఎవడైనా ఒక పేరు యిచ్చాడంటే, పరిశుద్ధాత్మ చేయని కార్యాన్ని అతడు చేస్తున్నాడన్న మాటే!